# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం | 2 | మార్చి | 2025 | పేజీలు: 5


అవుట్ పేషెంట్ డిస్పెన్సరీని

## సద్వినియోగం చేసుకోవాలి

హైకోర్టు జడ్జి జస్టిస్ రేణుక యారా

2



జిల్లా అమ్ముల పొదలోకి

# నూతన జాగిలం టాంగో

- నూతన జాగిలం టాంగో పేలు డు పదార్థాలను కనుగొనడం లో దిట్ట
- జాగిలాల బృందం తో జిల్లా అంతర్గత భద్రత మరింత పటిష్టం
- నూతన జాగిలం టాంగో కు ప్ర శంస పత్రం అందజేసిన జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్.
- బాంబులను కనుకునే నూతన పరికరం ఎన్ఎల్ జె డి జిల్లాకు కేటాయింపు
- స్వయంగా ఎన్ ఎల్ జె డిను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 1 (ప్రజా జ్యోతి)** 9 నెలల పాటు హైదరాబాద్ మొయినాబాద్ నందు కఠోర శిక్షను పొంది శని వారం ఆది లాబాద్ జిల్లాకు వచ్చిన నూత న జాగిలం టాంగో ను ఈరోజు జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు ..మిగతా 2లో



నార్నూర్ బ్లాక్ అభివృద్ధికి

## డేల్టా ర్యాంకింగ్ నిధులు

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 1 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ బ్లాక్ అభివృద్ధి కి డేల్టా ర్యాం కింగ్ నిధులు మంజూరు అయి నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.నార్నూర్ బ్లాక్ కు డెల్టా ర్యాంకింగ్ నిధుల క్రింద విద్య, అంగన్వాడీ, సమాజ అభివృద్ధి కార్యక్రమాల ప్రపో జల్ కు సంబంధించి శనివారం సంబంధిత అధికారులతో జి ల్లా కలెక్టర్ రాజర్షి షా ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులతో విద్యా, మహిళా శిశు సంక్షేమ శాఖ, ట్రైబల్, నీతి అయోగ్ కో ఆర్డి నేటర్ లతో నార్నూర్ బ్లాక్‌కు డెల్టా ర్యాంకింగ్ నిధుల ..మిగతా 2లో

## ఘనంగా ముగిసిన భగవద్గీత పారాయణ పఠనం

నార్నూర్ మండల కేంద్రంలోని భీంపూర్ గ్రామంలో గత వారం రోజులుగా సుభాష్ మహరాజ్ ఆద్యారం భగవద్గీత పారాయణం కార్యక్రమం శనివారం ఘనంగా ముగిసింది. భీంపూర్ గ్రామంలో గత వారం రోజులుగా గ్రామస్తులు భాగతులు భక్తి శ్రద్ధలతో భగవద్గీత పరాయని పట్టణం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మార్కెట్ చైర్మన్ ..మిగతా 2లో



సద్గురు పరమహంస పులాజి బాబా

## 11వ వార్షికోత్సవం

11వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి కోట్నక విజయ్ కుమార్

**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి మార్చ్ 01 ప్రజా జ్యోతి** కొమరం భీం జిల్లా కేంద్రంలోని ఖిరిడీ గ్రామంలో పరమహంస సద్గురు పులాజి బాబా 11వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించిన బిజెపి ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు బిజెపి రాష్ట్ర ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి కోట్నక విజయ్ కుమార్ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ధర్మమార్గంలో సనాతన ధర్మం ను పాటిస్తూ సన్మార్గంలో నడవాలని కోరారు కార్యక్రమంలో బాబా భక్తులు గ్రామస్తులు అభిమానులు కార్యకర్తలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు ..మిగతా 2లో





## అవుట్ పేషెంట్ డిస్పెన్సరీని సద్వినియోగం చేసుకోవాలి

### హైకోర్టు జడ్జి జస్టిస్ రేణుక యారా

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 1 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన అవుట్ పే షెం ట్ డిస్పెన్సరీని సద్వినియోగం చేసుకోవాలని హైకోర్టు జడ్జి జ స్టిస్ రేణుక యారా అన్నారు. రాష్ట్ర హైకోర్ట్ జడ్జి జస్టిస్ రేణు కా యారా శనివారం అదిలా బాదు చేరుకున్న సందర్భంగా స్థానిక పెన్ గంగా గెస్ట్ హౌస్ లో పూలమొక్కలు అందించి స్వాగతం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ప్రభాకర రావు, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పి గౌస్ ఆలం లు స్వాగతం పలి కారు.అనంతరం తెలంగాణ హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ రేణుక యారా జిల్లా కోర్ట్ ప్రాం గణం లో అవుట్ పేషెంట్ డిస్పె న్సరీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా హాజరైన తెలంగాణ హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ రేణుకా యారా మాట్లాడుతూ అవుట్ పేషెంట్ డిస్పెన్సరీ సదుపాయా న్ని కోర్ట్ ప్రాంగణంలోని న్యాయ సిబ్బంది , కోర్ట్ కి వచ్చే కక్షిదా రులు సద్వినియోగం చేసుకో వాలని ఆన్నారు. ఈ ప్రారంభో త్సవ కార్యక్రమం లో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్ర టరీ సౌజన్య,రిమ్స్ డైరెక్టర్ డా. రాథోడ్ జైసింగ్, ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షు లు ఎన్రాల నగేష్ , డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధి కారి డా. సాధన , డా. మిత్రపె ల్లి శ్రీధర్, డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డా.భూమయ్య , తది తరులు పాల్గొన్నారు.



## నార్నూర్ బ్లాక్ అభివృద్ధికి డేల్టా ర్యాంకింగ్ నిధులు

మొదటి పేజీ తరువాయి...

క్రింద విద్య, ఆంగన్వాడీ సమాజ అభివృద్ధి కోసం నిధులు మం జూరయ్యాయని వివిధ శాఖల కు సంబంధించి పనుల వివరా ల ప్రపోజల్ మూడు రోజుల్లో సమర్పించాలని కలెక్టర్ ఆదే శించారు. ఆర్ ఓ ప్లాంట్ ఏర్పా టు, ట్రైబల్ మ్యూజియం ఏ ర్పాటుకు స్థల సేకరణ, అంగ న్వాడి కేంద్రాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు, ప్లే మెటీరియల్, ఔట్ డోర్ ప్లే మెటీరియల్, న్యూట్రిష న్ గార్డెన్, డిజిటల్ క్లాస్, లైబ్ర రీ, సైన్స్ ల్యాబ్, తదితర అం శాల పై ప్రపోజల్ సమర్పించు టకు సంబంధిత అధికారులతో వివరంగా చర్చించి , రెండు, మూడు రోజుల్లో ప్రతిపాదనలు పంపించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ యు వరాజ్, ట్రైనీ కలెక్టర్ అభిగ్యా న్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అమ్ముల పొదలోకి
# నూతన జాగిలం టాంగో

మొదటి పేజీ తరువాయి...

జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ కు సిబ్బంది పరి చయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా అంతర్గత భద్రతలను కీలక పాత్ర పోషించనున్న జాగిలాల బృందానికి అదనపు బలంగా నూతన జాగిలం టాంగో రావ డం సంతోషకరం. ఈ జాగిలం లాబ్రడార్ రిట్రీవర్ జాతికి సం బం ధించిన జాగిలం, ఈ జాగి లంతో ఆదిలాబాద్ జిల్లా లో ఐదు పేలుడు పదార్థాలను కనుగొనే జాగిలాలు, రెండు నేరస్థులను కనుగొనడంలో ఉ పయోగపడే జాగిలాలు, ఒక మత్తు పదార్థాలను కనుగొనే జాగిలం మొత్తం ఎనిమిది జా గిలాల బృందం ఆదిలాబాద్ జిల్లాకు రక్షణ భద్రత విషయం లో వాటి పాత్రను పోషించను న్నాయని తెలిపారు. ఈ జాగి లం ముఖ్యంగా పేలుడు పదా ర్థాలైనా టిఎన్టి, ఆర్డిఎక్స్, పీఈ కె, సేఫ్టీ ఫ్యూస్, కార్డెక్స్, అమో నియం నైట్రేట్, జిలటన్ స్టిక్స్, అత్యాధునిక ఆయుధాలైన ఐ ఈడీలు, బాంబులను కనుగొన డంలో వీటి పనితీరు దిట్ట అన డంలో ఎలాంటి సందేహం లే దు. ఈ సందర్భంగా తొమ్మిది నెలల పాటు శిక్షణను తీసుకొ ని ఆదిలాబాద్ జిల్లాకు వచ్చిన టాంగో జాగిలం హాంగులర్ ఎల్ సోమన్న ను జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రం అందజేసి అభి నందించారు. అదేవిధంగా జి ల్లాకు బాంబులను కనుగొనడం లో ఉపయోగించే నూతన పరి కరం ఎన్ ఎల్ జి డి ను జిల్లాకు కేటాఇంచడం జరిగింది.



ఈ ప రికరాన్ని జిల్లా ఎస్పీ గౌష్ ఆ లం ఐపిఎస్ స్వయంగా పరిశీ లించడం జరిగింది. ఈ పరిక రం నాన్ లీనియర్ జంక్షన్ డి టెక్టర్, వీఐపీలు జిల్లాలో పర్య టించిన సందర్భంలో ఈ పరిక రము,నూతన జాగిలాలు తమ వంతు పాత్ర పోషిస్తూ, భద్రత కల్పించడంలో కీలకంగా వ్యవహరిస్తాయని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి, బీడీ టీం ఇన్చార్జ్ , డాగ్ స్క్వాడ్ బృందం ఇంచార్జ్ పి రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 1 (ప్రజా జ్యోతి)** విద్యార్థుల్లో ఉపాధ్యాయులు జిజ్ఞాస పెంపొందించి, వారిని భావిశాస్త్రవేత్తలుగా తీర్చిది ద్దాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జైనథ్ ఆదర్శ పాఠశా ల అధ్యాపకులు గోస్కుల స త్యనారాయణ రచించిన 'భార తీయ, పాశ్చాత్య శాస్త్రవేత్త లు' పుస్తకాన్ని ఆవిష్కరించా రు. ఉపాధ్యాయులు తమ జ్ఞా నాన్ని, వృత్తి పరమైన అనుభ వాలను గ్రంథస్తం చేసి ముందు తరాలకు అందించాలని సూ చించారు. మన దేశానికి సం బంధించిన శాస్త్రవేత్తల గురిం చి ప్రస్తావించడం మంచి ప్రయ త్నం అని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పాఠశా ల సమన్వయకర్త దీకొండ వార్ అజయ్, ప్రిన్సిపల్ రాము, బ యోసైన్సు జిల్లా ఫోరం అధ్యక్షు లు రాఘువెందర్ లు పాల్గొన్నా రు.



## ఘనంగా ముగిసిన భగవద్గీత పారాయణ పఠనం

మొదటి పేజీ తరువాయి...

జాదవ్ శ్రీరామ్ నాయక్ మాట్లాడుతూ భక్తి మార్గమే ముత్తికి మార్గమని భక్తిశ్రద్ధలతో మనిషి మొనగాడా సుఖంగా విలాసవంతంగా ఉంటుందని, ప్రతి ఒక్కరు భక్తీ మార్గంలో నడవాలని అప్పుడే సుఖశాంతులతో ఉంటామని అన్నారు.



## సిరికొండలో కందుల కొనుగోలు ప్రారంభం

**సిరికొండ మార్చి 1 (ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలోని స్థానిక సిరికొండ సిరి సంపద ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో శనివారం కందు లు కొనుగోలు కేంద్రాన్ని ప్రారం భించారు. సిరికొండ మండల ఎంపీడీవో రవీందర్, డిప్యూటీ తహసిల్దార్ ఉపేందర్, మండ ల వ్యవసాయ అధికారి శ్రద్ధా రాణి, సొసైటీ చైర్మన్ గోర్బండ్ ప్రకాష్. మాజీ సర్పంచ్ ఓరగం టి పెంటన్న, మాజీ ఉప సర్పం చ్ తోకల చిన్న రాజన్న, నాయ కులు మల్లేష్, రాజు, లక్ష్మణ్, సొసైటీ సీఈవో జ్ఞానేశ్వర్, సి బ్బంది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు జడ్జికి ఘన స్వాగతం



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 1 (ప్రజా జ్యోతి)** హైకోర్ట్ జడ్జి జస్టిస్ రేణుకా యా రా అదిలాబాదు చేరుకు న్న సందర్భంగా జిల్లా అధికారులు ఘణ స్వాగతం పలికా రు. శనివారం స్థానిక పెన్ గంగాగెస్ట్ హౌస్‌లో పూలమొక్కలు అందించి స్వాగ తం పలికారు. జడ్జికి స్వాగతం పలికిన వారి లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర రావు, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పి గౌస్ ఆలం లు ఉన్నారు.



# కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**ముందస్తు అనుమతి లేకుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు, సభలు, ర్యాలీలు నిషేధం**

**మార్చి 1 వ తేదీ నుంచి మార్చి 31 వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ నిబంధనలు వర్తిస్తాయి, ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు:**

**జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్**

కొమురం భీం జిల్లా ఆసిఫాబాద్ వాంకిడి మార్చ్ 01( ప్రజా జ్యోతి) కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల దృష్ట్యా, ప్రశాంత వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి మార్చి 01 వ తేదీ నుండి మార్చి 31 వ తేది వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్ గారు ఈ రోజు ఒక ప్రకటన లో తెలిపారు. 30 పోలీస్ యాక్ట్-1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆపై పోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఏలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, తదితర ప్రజలు గుమికూడి ఉండేవిధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు.

నిషేధిత ఆయుధాలు, దురుద్దేశంతో నేరాలకు ఉసి కోలిపే ఎటువంటి ఆయుధాలు కల్గిఉండరాదని తెలిపారు.

ప్రజా జనజీవనానికి ఇబ్బంది, చిరాకు కల్గించేందుకు దారితీసే ఇబ్బందికర ప్రజా సమావేశాలు, జన సమూహం అలాంటివి పూర్తిగా నిషేధం అన్నారు.

చట్టపరమైన జారీచేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం శిక్షార్హులు అవుతారని సూచించారు.

నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా అందరూ పాటించాలన్నారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని సూచించారు. 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎటువంటి అనుమతులు లేని ర్యాలీలు నిర్వహించిన వారిపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# మాదిగ అమరవీరులను మరువలేం

మందమర్రి, మార్చి 1 (ప్రజాజ్యోతి): మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్ వేదికగా శనివారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు చెన్నూరు సమ్మయ్య మాట్లాడుతూ మాదిగల హక్కుల కోసం కొనసాగుతున్న సుదీర్ఘమైన పోరాటంలో ప్రాణాలు అర్పించిన మాదిగ అమరవీరుల సేవలు వారి త్యాగాలు మరువలేనివి అని అన్నారు. ఈ సమావేశంలో మందమర్రి మండల ఇంచార్జి జీడి సారంగం, పట్టణ అధ్యక్షుడు చిలుముల రాజ్ కుమార్, రామ్ శ్రీనివాస్, తైదల జంపయ్య, సప్పిడి శ్రీనివాస్, రత్నం మొగిలి, వేల్పుల మధురయ్య, కాపల్లి కుమార్, వేల్పుల రాజారాం, నంది పాట రవి, కన్నూరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ భూమి కబ్జాపై ఫిర్యాదు

మందమర్రి, మార్చి 01(ప్రజాజ్యోతి): మందమర్రి మండలంలో ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని జిల్లా జాయింట్ కలెక్టర్ సభవత్ మోతిలాల్ నాయక్ కు శనివారం వినతి పత్రం అందజేసినట్లు ప్రకటన ద్వారా తెలిపారు బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్. మందమర్రి మండలంలోని సర్వే నంబర్ 364 విస్తీర్ణం ఎకరం 30 గుంటలు రికార్డులలో ప్రభుత్వ భూమిగా ఉంది అని పేర్కన్నారు. ప్రభుత్వ భూమిని స్థానిక భూ వ్యాపారి వెంచర్ వేసి ప్లాట్లుగా చేసి కొనగోలు చేస్తున్నారని ఆరోపించారు. తగు విచారణ జరిపి ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని కోరారు.రాజేంద్ర ప్రసాద్ వెంట బహుజన సమాజ్ పార్టీ జిల్లా నాయకులు వేముల వీరేందర్, దాగామ శ్రీనివాస్, కుమ్మరి కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# పత్తి వాహనం మిల్లు నిర్వాహకుల నిర్భంధం





## అసహనంతో రైతు ఆత్మహత్యా యత్నం

ప్రజాజ్యోతి మార్చి 1 (చెన్నూరు) పత్తిమిల్లు నిర్వాహకులు తూకంలో చేస్తున్న మోసాన్ని పసిగట్టిన రైతుపై దాడి చేసి పత్తి వాహనాన్ని ఒక రోజంతా నిర్భందించిన ఘటన చెన్నూరు మండలంలోని ఎల్లక్కపేట గ్రామంలో చోటుచేసుకుంది. కాంటాలో మార్పులు చేసి రైతులను కొద్ది నెలలుగా మోసం చేయడమే కాకుండా తమపై దాడికి పాల్పడిన ఆదిశంకరాచార్య మిల్లు నిర్వాహకులపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వారిపై దాడి చేసి రెండు రోజులుగా వాహనాన్ని మిల్లులోనే నిర్భందించినప్పటికి, అధికారులు స్పందించకపోవడంతో అసహనం వ్యక్తం చేస్తూ రైతు తండ్రి జక్కుల పుల్లయ్య పోలీసుల ఎదుటే పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడగా, గమనించిన పోలీసులు పుల్లయ్యను అడ్డుకొని, సీఐ రవీందర్ కు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న సీఐ రవీందర్ భాదితులకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.




## పల్లె గ్రామీణ వాసులకు సరైన సమయంలో తపాల సేవలు అందించాలి

కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి మార్చ్ 01 ప్రజా జ్యోతి కొమురం భీం జిల్లా కేంద్రంలో గల పేద గ్రామీణ ప్రజలకు బ్యాంకు సేవలు పల్లె వాసులకు సరైన సమయంలో తపాలా శాఖ ద్వారా సేవలందించి ప్రజాసేవని కొనసాగించాలని కోరిన పల్లె వాసులు రైతులు కార్మికులు కర్షకులు కూలీలు తమ అవసరాల నిమిత్తం పట్టణాల్లో మండలాల్లో గల బ్యాంకులకు నిత్యం వస్తూ సరైన రోడ్డు మార్గాలు లేక నానా ఇబ్బందులు పడుతున్న వైనం పల్లె గ్రామీణ వాసులకు తపాల శాఖ ద్వారా పల్లెల్లోనే ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది

# డైరీ ఆవిష్కరించిన మంచిర్యాల కలెక్టర్



బెల్లంపల్లి, మార్చి 01(ప్రజాజ్యోతి) మంచిర్యాల జిల్లాబీ మండల పంచాయతీ అధికారుల సంఘం డైరీని కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఎల్పీవోలు ధర్మరాణి, సర్దార్ అలీ, ఎంపీఓ శ్రీపతి బాపురావు, అజ్మత్ అలీ, అనిల్ కుమార్, ప్రసాద్, సత్యనారాయణ, శ్రీనివాస్, సతీశ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిని చంపేందుకు ప్రయత్నించిన

# నలుగురు వ్యక్తులను అరెస్టు చేసిన పోలీసులు

బెల్లంపల్లి, మార్చి 01(ప్రజాజ్యోతి) ఓ వ్యక్తిని చంపేందుకు ప్రయత్నించిన నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. సంఘటన వివరాలను బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్ వెల్లడించారు. చర్లపల్లి జనకాపూర్ గ్రామానికి చెందిన దుర్గం మహేందర్ అనే వ్యక్తి చర్లపల్లి చంద్రవెల్లికి సంబంధించిన జాడి సోమయ్యకు చెందిన బొలెరో వాహనం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత నెల 27న రాత్రి 9 గంటల సమయంలో బాధితుడు చంద్రవెల్లి చర్లపల్లి విలేజ్ ఎంట్రన్స్ లో మెయిన్ రోడ్డు పైన కంకులు అమ్ముకోవడం కోసం చిన్న గుడిసెను నిర్మిస్తున్నాడు. అదే సమయంలో అక్కడికి బైక్ తో దుర్గం సన్నీ, కోట బానే, కుంటల ఆదిత్య వచ్చారు. నీవు ఇక్కడ ఏం చేస్తున్నావ్ రా నీది ఏ ఊరు అంటూ బూతులు తిడుతూ దురుసుగా వ్యవహరించారు. నీ పెత్తనం ఇక్కడ ఏంది నీ ఊరికి వెళ్లు అంటూ ఇంతకు ముందు వారి మధ్యలో ఉన్న పాత గొడవలను మనసులో పెట్టుకొని బాధితున్ని మళ్లీ ఇక్కడ కనబడితే చంపుతామని బెదిరించారు.ఆ తర్వాత రాత్రి 9. 30 నిమిషాల సమయంలో దుర్గం మహేందర్ తన వాహనాన్ని ఓనర్ అయిన జాడి సోమయ్య దగ్గర పార్కింగ్ కోసం వెళ్తున్నాడు. ఇదే క్రమంలో దుర్గం సన్నీ, కుంటల ఆదిత్య, కోట బానే, దుర్గం సాయి చంద్రవల్లి చర్లపల్లి మూల వద్ద అతన్ని అడ్డుకున్నారు. వాహనంలో ఉన్న మహేందర్ ను గల్లా పట్టుకొని కిందికి దించి దాడి చేశారు. నిందితుల్లో ఒకరైన సన్నీ తన ఇంట్లో ఉన్న కత్తిని తీసుకొచ్చి మహేందర్ కుడి వైపు ఉదరంపైన పొడిచాడు. దీంతో మహేందర్ పెద్దగా కేకులు వేయడంతో భయపడిన ఆ నలుగురు అక్కడి నుంచి పారిపోయారు. నమ్మదగిన




సమాచారం మేరకు కలాలి భీమేష్ మామిడి తోటలో తలదాచుకున్న నిందితులను పట్టుకున్నారు. వారి దగ్గర మహేందర్ పై దాడికి ఉపయోగించిన కత్తిని, బైకులను స్వాధీనం చేసున్నారు. చట్ట ప్రకారం వారిని జ్యూడిషియల్ రిమాండ్ కోసం బెల్లంపల్లి సివిల్ కోర్టులో హాజరుపర్చినట్లు సీఐ వివరించారు.

# నేరాల నియంత్రణలో జాగిలాల పాత్ర కీలకం

## పోలీస్ కమీషనర్ ఐపిఎస్ శ్రీనివాస్

బెల్లంపల్లి, మార్చి 01(ప్రజాజ్యోతి) నేరాల నియంత్రణలో, నార్కోటిక్, ఎక్సప్లోసివ్ గుర్తింపు లో పోలీస్ జాగిలాల పాత్ర చాలా కీలకమని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్, ఐపిఎస్. అన్నారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ కు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ లో ఏడాది పాటు శిక్షణ పొందిన 24వ బ్యాచ్‌కి చెందిన జాగిలాలు శుక్రవారం పాసింగ్ అవుట్ పూర్తి చేసుకొని మూడు జాగిలాలు అందులో మూడు డాగ్స్ నార్కొటిక్ డాగ్ (జెస్సి) గంజాయి, మత్తు పదార్థాల గుర్తింపు లో, స్నిపర్ డాగ్ (రైడర్) ఎక్స్ ప్లోజివ్ గుర్తింపు లో, ట్రాకర్ డాగ్ (ట్రైసన్) వివిధ రకాల నేరాలకు పాల్పడిన నిందితులను గుర్తించడం లో సంవత్సరకాలం శిక్షణ పొంది కమిషనరేట్ కు రావడం జరిగింది. డాగ్స్ మరియు డాగ్స్ హాండ్లర్స్ సీపీ ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. నేరాల నియంత్రణలో పోలీసులకు జాగిలాలు ఎంతో సహకరిస్తాయని అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరం జరిగిన చోట పరిసరాల్లో వాసన చూసి నిందితులు, అనుమానితులను, నేరస్తులను త్వరగా గుర్తించడానికి జాగిలాలను ఉపయోగించడం జరుగుతుందని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి పట్టుకోవడంలో మరియు ఎక్స్ప్లోజివ్స్, బాంబ్స్ ను గుర్తించిన విధంగానే డ్రగ్స్, గంజాయిని ట్రేస్ చేసేందుకు ఈ నార్కోటిక్ స్నిఫర్ డాగ్స్ కీలక పాత్ర ఉంటుందని సీపీ గారు తెలపడం



జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, ఆర్ ఐ లు వామనమూర్తి, శ్రీనివాస్,మల్లేశం, సంపత్, సిసి హరిష్, తదితరులు పాల్గొన్నారు.



## కోడి పందాల వద్ద

# యువకుడిపై దాడి

### మనస్థాపానికి గురై యువకుడి ఆత్మహత్య

ప్రజాజ్యోతి మార్చి 1 (చెన్నూర్).అధికారుల కళ్లుగప్పి గుట్టు చప్పుడు కాకుండా ఆడుతున్న కోడిపందాలు ఓ యువకుడి ప్రాణాలు బలి తీసుకున్నాయి. చెన్నూరు మండలం నాగపూర్ గ్రామ సమీపంలో రహస్యంగా ఆడుతున్న కోడిపందాల ఆటలో కొమ్మెర గ్రామానికి చెందిన జోగురు మధు(21) అనే యువకుడిపై నాగపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దాడి చేయగా, మనస్థాపానికి గురైన మధు శనివారం రోజున పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లిన మధును గమనించిన కుటుంబ సభ్యులు చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించగా, కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. విషయం తెలుకొని తండ్రి శంకరయ్య చెన్నూరు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా, మధు మృతదేహనికి పోస్టుమార్టం నిర్వహించి, విచారణ నిర్వహించి దాడికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని పోలీసులు పేర్కొన్నారు. గత కొంత కాలంగా గుట్టుచప్పుడు కాకుండా ఆడుతున్న కోడిపందాలను పసిగట్టక పోవడంపై ప్రజలు అధికారులపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ, నిర్వాహకులపై మధుపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## పత్తి పైసల కోసం

# రైతుల పాట్లు

### రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా స్పందించని అధికారులు

ప్రజాజ్యోతి మార్చి 1 (చెన్నూరు) చెన్నూరులో పత్తి రైతులను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. రైతులు అమ్ముకున్న పత్తి పైసలు రాక రోజుల తరబడి తాము మార్కెట్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు కనికరం చూపెట్టడం లేదంటూ పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్తికి సంబందించిన పత్రాలు మార్కెట్ కార్యాలయ సిబ్బందికి అందించినప్పటికీ, పత్రాల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ పత్రాలను అధికారులకు చేరవేయకుండా తమను ఆట బొమ్మల్లా ఆటలాడుకుంటున్నారని, మూడేసి సార్లు పత్తికి సంబంధించిన పత్రాలు అందించినా అదే తీరుగా వ్యవహారిస్తున్నారని రైతులు మార్కెట్ సిబ్బంది తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. పంట డబ్బులు ఆలస్యం కావడంతో అప్పులు తీర్చలేక తీవ్ర అవస్థలు పడుతున్నామని, ఇప్పటికైనా తమ ఆవేదనను అధికారులు అర్థం చేసుకొని, పంట డబ్బులు త్వరగా వచ్చేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

# ఆంగ్ల భాష బోధనలో మార్పులకు మార్గదర్శకాలు



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 1, (ప్రజా జ్యోతి)** తెలంగాణ గిరిజన సంక్షేమ డి గ్రీ కళాశాల (గర్ల్స్) ఇంగ్లీష్ వి భాగం, ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎ సంయుక్తంగా, ఎన్ ఐ టి వరంగల్, జిల్లా ఫౌం డేషన్, యు ఎస్ ఏఐడి సంఫీ భావంతో "ఎంపవరింగ్ ఈ. ఎ ల్. టీ చేంజ్ మేకర్స్ విత్ ఆర్టి ఫీషియల్ ఇంటెలిజెన్స్" నిర్వ హిస్తున్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఎ1) సహాయం తో ఆంగ్ల భాషా బోధనలో మా ర్పులకు దారి చూపే మార్గద ర్శకులను ప్రేరేపించడం లక్ష్యం గా పెట్టుకుంది. ఈ కార్యక్రమం మార్చ్ 13 న ఖైరతాబాద్ ప్ర భుత్వ డిగ్రీ కళాశాల %ూ% లో జరగనున్నది. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొనవచ్చు. పై జాతీయ స్థాయి కార్యక్రమా ల పోస్టర్ ను శనివారం ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీమతి ఖుష్బూ గుప్తా తన ఛాంబర్ లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉ ట్నూర్ తెలంగాణ గిరిజన సం క్షేమ డిగ్రీ కళాశాల (గర్ల్స్) ప్రి న్సిపల్ బానోత్ హరిత, వైస్ ప్రిన్సిపల్ కొరిమి ప్రత్యూష, అధ్యాప కులు బుర్ర మానస, పల్ల హరిక పాల్గొన్నారు.



## చిన్నారిపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగానే శిక్షించాలి

### ఎస్పీని కలిసిన కాంగ్రెస్ నాయకులు

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 1 (ప్రజా జ్యోతి) అదిలాబాద్ రణదివ్యానగర్ కు చెందిన చిన్నారీ పై అత్యా చారం చేసిన నిందితులను కఠి నంగానే శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ను కలిసి వినతి పత్రం సమర్పించారు. చిన్నారి ఫ్యామిలీ లో అవుట్సోర్సింగ్ ఉద్యోగం ఇవ్వాలని అదిలా బాద్ జిల్లా అల్ పొలిటికల్ పార్టీ నాయకులు కలిసి అది లాబాద్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అంద జేశారు. అది లాబాద్ జిల్లా ఎస్పీ కి కలిసి ఫాస్ట్ ట్రాక్ కోర్టులో కేసు నడ పాలని వినతి పత్రం అందజే శారు .

# హనుమ నిలయం-శ్రీరామ హృదయం

**మామడ మార్చ్ 1 ( ప్రజా జ్యోతి)**

హనుమంతునికి మనం భోజనం పెట్టగలమా!"

"హనుమ రోజూ సరిగ్గా తిండైనా తింటున్నాడో లేదో.. ఈ రోజు హనుమని భోజనానికి పిలుస్తున్నాను, నేనే స్వయంగా వంటచేసి దగ్గర కూర్చుని తినిపిస్తాను" అంది సీతమ్మతల్లి...

"పిలువు పిలువు... నీకే అర్థం అవుతుంది" అన్నాడు శ్రీరామచంద్రుడు నవ్వుతూ.

అన్నట్టుగానే సీతమ్మతల్లి స్వయంగా వంటచేసి... హనుమను భోజనానికి పిలిచింది... తానే ప్రక్కన కూర్చుని స్వయంగా వడ్డిస్తూ... "కడుపునిండా తిను నాయనా..., మొహమాటపడకు" అని చెప్పింది...

"సరేనమ్మా" అని చెప్పి హనుమ తలవంచుకుని భోజనం చేయసాగాడు...

సీతమ్మతల్లి కొసరి కొసరి వడ్డిస్తోంది... హనుమ వద్దు అనకుండా... వంచిన తల ఎత్తకుండా పెట్టిన దంతా తింటున్నాడు. కాసేపట్లో సీతమ్మతల్లి స్వయంగా చేసిన వంటంతా అయిపోయింది...

సీతమ్మతల్లి కంగారుపడి అంఃతపురవాసుల కోసం వండిన వంటంతా తెప్పించింది... అదీ అయిపోయింది.. తలవంచుకునే ఆహారం కోసం నిరీక్షిస్తున్నాడు... హనుమ ఆవురావురమంటూ.... సీతమ్మతల్లికి కంగారు పుట్టి.. "రోజూ ఏం తింటున్నావు నాయనా?"... అని అడిగింది

హనుమ ఎంతో వినయంగా... "శ్రీరామ నామం తల్లీ"... వంచిన తలెత్తకుండా జవాబిచ్చాడు హనుమ...

సీతమ్మతల్లి త్రుళ్లిపడింది... నిరంతరం శ్రీరామనా మం భుజించేవాడు..., భజించేవాడు... పరమశివుడొక్కడే గదా!... సీతమ్మతల్లి తేరిపార జూసింది... అప్పుడు కనిపిం చాడు సీతమ్మతల్లికి.... హనుమలో శంకరుడు. శ్రీ శంకరుడే హనుమంతుడు.... నిత్యం శ్రీరామనామం ఆహారంగా స్వీక రించేవాడికి... ఇంక తాను ఏమి పెట్టగలదు!? బాగా ఆలోచిం చిన సీతమ్మతల్లి ఒక అన్నపు ముద్దను పట్టుకుని... "శ్రీరామా ర్పణం" అని ప్రార్థించి వడ్డించింది... ఆ ముద్దని భక్తితో కళ్లకు అద్దుకొని స్వీకరించిన హనుమ....

నిమైన ...

"అన్నదాతా సుఖీభవ!" అన్నాడు హనుమ తృప్తిగా. హనుమలోని పరమేశ్వరుడికి భక్తితో నమస్కరించింది సీతమ్మ

ద్వాపర యుగంలో...

అనగనగా...ఒకసారి సత్యభామ శ్రీకృష్ణునితో... స్వామీ.. "రామావతారలో సీత మీ భార్య కదా! ఆమె నాకంటే అందంగా ఉండేదా?" అని అడిగింది.

ఆ సమయంలో అక్కడే ఉన్న గరుడుడు కూడా "ప్రభూ, నాకంటే వేగంగా ఈ ప్రపంచంలో ఎవరైనా ప్రయా ణించగలరా?" అన్నాడు.

అదంతా అక్కడే ఉండి వింటున్న సుదర్శనుడు (సుదర్శన చక్రం) కూడా.. "పరంధామా, అనేక యుద్ధాల్లో పాల్గొని మీకు విజయాన్ని తెచ్చిపెట్టాను. నాతో సరితూగు వారెవరైనా ఉన్నారా? స్వామీ" అని అడగడం జరిగింది .

ముగ్గురి మాటలూ విన్న నందగోపాలుడు వారికి ఎలాగైనా గుణపాఠం చెప్పాలనుకున్నాడు. దీర్ఘంగా ఆలోచించి!

'సత్యా, నువ్వు సీతగా మారిపో. నేను రాముడిని అవుతాను' అన్నాడు.

'గరుడా నువ్వు ఆంజనేయుని దగ్గరికి వెళ్లి సీతా రాములు నిన్ను తీసుకు రమ్మన్నారని చెప్పి తోడ్కనిరా'.

చక్రమా, నా అనుమతి లేనిదే ఎవరూ లోపలికి ప్రవేశించకుండా చూడు' అంటూ ముగ్గురికీ మూడు బాధ్యతలు అప్పగించాడు.

గరుత్మంతుడు వెంటనే హనుమంతుని వద్దకు వెళ్లి.. సీతారాములు రమ్మన్నారని చెప్పాడు.

హనుమ ఆనందంతో పులకించిపోతూ... 'నేను నీ వెనుకే వస్తాను... నువ్వు పద' అని గరుత్మంతుని సాగనంపు తాడు. ఈ ముసలి వానరం రావడానికి ఎంత కాలమౌతుందో కదా... అనుకొంటూ ఎగతాళిగా నవ్వి గరుడుడు రివ్వున ఆకా శానికి ఎగురుతాడు.

కానీ విచిత్రంగా ... ఆయన కంటే ముందే హనుమ ద్వారక చేరడంతో మారుతిని చూసిన గరుత్మంతునికి మతి పోతుంది. సిగ్గుతో తలదించుకొని మౌనంగా ఉండిపోతాడు.

ఇంతలో... 'హనుమా' అన్నపిలుపుతో పులకించిన ఆంజనేయుడు తన రాముని వైపు చూశాడు. 'లోనికి రావడానికి నిన్నెవరూ అడ్డగించలేదా?" అని శ్రీరాముడు అడగ్గా.....

ఆ మాట విన్న హనుమ తననోటినుండి సుదర్శనుని సుదర్శన చక్రం తీస్తూ... 'ప్రభూ, ఇదిగో ఈయన నన్ను లోపలికి రాకుండా ఆపాడు. ఎన్ని చెప్పినా వినకపోవడంతో ఇకలాభం లేదని భావించి నోట్లోపెట్టుకొని మీ ముందు వచ్చి నిలిచాను' అన్నాడు హనుమంతుడు రామునితో.

సుదర్శనుడు కూడా గరుడునివలె అవమానంతో నేలచూపులు చూస్తూ ఉండిపోయాడు.

ఇంతలో హనుమంతుని చూపు తన రాముని ప్రక్కన కూర్చున్న స్త్రీ పై



చూపుపడి... 'స్వామీ, మీ ప్రక్కనుండ వలసింది సాక్షాత్తు నా తల్లి సీతమ్మ కదా! మరి ఎవరీవిడ ప్రభూ?' అన్న మాటలు విన్నదే తడువుగా సత్యభామకు కూడా గర్వభంగమై ప్రభువు కాళ్ళ మీద పడింది.

అలా కృష్ణపరమాత్ముడు, ముగ్గురిలో మొగ్గ తొడిగిన గర్వాన్ని తుంచివేసి వినయానికున్న విలువేమిటో తెలియ చెప్పడం జరిగింది.

నీతి :-"ఈ రోజులలో కూడా కొంతమంది బంగారు గరిట (గోల్డెన్ స్పూన్), వెండిగరిట (సిల్వర్ స్పూన్).. నోట్లో పెట్టుకొని పుట్టినట్లు. తామే గొప్పవారం అని, మిగిలినవారు హీనులు, చేతగాని వారని భ్రమలలో బ్రతుకుతున్నారు... వాళ్లకు తత్వం బోధపడాలి అంటే, ఆ పరమాత్ముడు మళ్ళీ పుట్టాలేమో"

"ఎవరైనా గతాన్ని మరచిపోరాదు, వర్తమానాన్ని విస్మరించరాదు, భవిష్యత్తును అతిగా ఊహించరాదు... ఇవి -ఏవీ మనచేతిలోనివి కాదు అని మాత్రం గుర్తించాలి" స్వస్థి....